PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 337 ఎడిటర్: నయింపాషా పేజీలు - 06 రూ - 03/- ఆదివారం 01 డిసెంబర్ 2024


## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత




## ఘనంగా నిట్ స్నాతకోత్సవ వేడుకలు






● రైతుల కష్టాలు ఏంటో నాకు తెలుసు ● పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ● పాలమూరు జిల్లాలో రైతు పండుగ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

# పాలమూరు గడ్డ రైతుల వేదిక

**మహబూబ్‌నగర్,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. దొరల గడీలను కూల్చివేసి రాష్ట్రంలో మార్పు రావాలని 2023 నవంబర్ 30న ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ఈ సందర్భంగా రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

**నాకు ఈ అవకాశం వస్తుందని ఏనాడు అనుకోలేదు...**

తాను వనపర్తిలో చదువుతున్నప్పుడు ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నానని చెప్పారు. అయితే ఈ అవకాశం తనకు వస్తుందని అనుకోలేదు అని అన్నారు. సరిగ్గా 70 ఏళ్ల తర్వాత బూర్గుల రామకృష్ణారావు తర్వాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లిని వదిలి తెలంగాణ సీఎం అయ్యాడు అని రేవవత్ రెడ్డి అన్నారు.

**కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి..**

పదేళ్లలో రైతులకు బీఆర్ఎస్ ఏం చేసిందో మాకంటే మీకే బాగా తెలుసని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేసుకుంటే ఉరే అని కేసీఆర్ అన్నారని కానీ మా ప్రభుత్వంలో వరి పండిస్తే రూ.500 బోనస్ ఇస్తున్నామని.. ఇది చూసి బీఆర్ఎస్ నేతల గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టారని.. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసి

వివరాలు 2లో

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం



**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది.

వివరాలు 2లో

### ఎంపీ హోదాలో వయనాడ్‌కు వెళ్లిన

## ప్రియాంకా గాంధీ

● ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తిరువనంతాపురం,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగు పెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా

వివరాలు 2లో

### విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు

## గురుకుల బాట

● గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు ● నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని

వివరాలు 2లో




## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

● హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్
● చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్‌రోజుకు 100పైగా కేసులు నమోదు ● న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు

### అంతరిక్ష రంగంలోనూ

## స్టార్టప్‌లదే జోరు

● భారత్ గణనీయమైన పురోగతి
● 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించాం
● ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశంలో అంతరిక్ష కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ప్రైవేట్ రంగం, స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అన్నారు. వారి సహకారంతో గ్లోబల్ మార్కెట్‌లో దేశం మరింత వాటాను పొందగలదని ఆయన అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో మరింత వాటాను

వివరాలు 2లో

### మెట్రో ప్రయాణికులకు

## భారీ శుభవార్త

● శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..
● నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు




### అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని

## ద్రవంతో దాడి

పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు




### 317 జీవోపై ప్రభుత్వం

## కీలక నిర్ణయం



**హైదరాబాద్,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో జీవో 317 కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రేవంత్ సర్కారు త్వరలోనే శుభవార్త చెప్పే అవకాశం ఉంది. ఈ జీవో అమలుతో ఇబ్బందులకు గురైన భార్యా భర్తలు, మ్యూచువల్, అనారోగ్య కారణాలున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైలుపై సీఎం రేవంత్ సంతకం చేసినట్టు సమాచారం. 317 జీవోపై ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆ సబ్ కమిటీ మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్, స్పౌజ్ ట్రాన్స్‌ఫర్లు జరపాలని కొన్ని రోజుల కిందట ప్రాథమికంగా నిర్ణయించింది.

వివరాలు 2లో

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

(మొదటి పేజీ తరువాయి)

దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 20 వరకు దరఖాస్తులు స్వీకరిం చింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నెదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## ఎంపీ హెూదాలో వయనాడ్‌కు వెళ్లిన ప్రియాంకాగాంధీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఎంపీ హెూదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## మెట్రో ప్రయాణికులకు భారీ శుభవార్త

**- శీతాకాలంలో మెట్రోకు పెరిగిన ఆదరణ..**

**- నేటి నుంచే మూడు నెలల కాలానికి ఆఫర్లు**

**హైదరాబాద్,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజల ప్రయాణ విధానాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా, వేగవంతమైన రవాణా అందించాలనే లక్ష్యంతో ఎల్ అండ్ టీ సంస్థ ఈ మెట్రో ప్రాజెక్టును ప్రారంభించింది. మొదటి నుంచే మెట్రో రైలు సేవలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. అయితే, మెట్రో ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నా, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య మాత్రం తగ్గడం లేదు. ఆఫీసులకు వెళ్లే వారు శీతాకాలంలో రోడ్డు ట్రాఫిక్ సమస్యలను తగ్గించుకోవడంలో మెట్రోను ఆశ్రయిస్తున్నారు. మెట్రోలో ప్రయాణం తక్కువ ఖర్చుతో పాటు ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో, రెగ్యులర్ మెట్రో ప్రయాణికులను మరింత ప్రోత్సహించేందుకు ఎల్ అండ్ టీ మెట్రో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. డిసెంబర్ 1 నుండి ఫిబ్రవరి 28 వరకు, మూడు నెలల కాలానికి ప్రయాణాలను ఆధారంగా తీసుకొని ప్రయాణికులకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్ బ్యాండ్లు అందించనున్నట్లు అధికారులు ప్రకటించారు. 51 ట్రిప్పుల కన్నా ఎక్కువగా ప్రయాణించిన వారికి ప్లాటినం బ్యాండ్ అందజేస్తారు. 36–50 ట్రిప్పుల మధ్య ప్రయాణిస్తే గోల్డ్ బ్యాండ్ ఇస్తారు. 21–35 ట్రిప్పుల ప్రయాణానికి సిల్వర్ బ్యాండ్ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెట్రో ప్రయాణాన్ని ప్రజల రోజువారీ జీవితంలో భాగం చేయడమే ఎల్ అండ్ టీ సంస్థ ముఖ్య ఉద్దేశ్యం. మెట్రో సేవల వినియోగం పెరిగితే, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. మెట్రో సేవలు వేగం, సౌకర్యం, విశ్వసనీయతలో ముందంజలో ఉంటూ, హైదరాబాద్ నగరాన్ని కొత్త గమ్యానికి తీసుకెళ్తున్నాయి. ఆఫర్ నేటి నుంచే అమల్లోకి రానుంది.



## పాలమూరు గడ్డ రైతుల వేదిక

(మొదటి పేజీ తరువాయి)

వారు కట్టిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్క నీరు రాలేదు అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులు ఇప్పటికీ చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాయి.కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. ఏడాది లోపే 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామని తెలిపారు. రైతులకు ఉచిత కరెంటు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. **బీఆర్ఎస్ అభివృద్ధిని అడ్డుకుంటుంది..** పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా బీఆర్ఎస్ అడ్డుకుంటుందని ఆరోపించారు. గతంలో ఎంపీగా ఉండి కెసిఆర్ మహబూబ్నగర్ జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లేనన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగ్గచర్ల రైతులకు సూచించారు.జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో భూసేకరణ చేయకుంటే నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులు పూర్తయ్యేవా అని అన్నారు. అప్పుడు కూడా ఇలాగే అడ్డుకొని అధికారులను కొడితే పరిస్థితి ఏంటో ఒకసారి ఊహించుకోండి అని తెలిపారు.**బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి..** బీఆర్ఎస్ నమ్మితే నష్టపోయేది మనమే వారి మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు అని చెప్పారు. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాం. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు.ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుందని అన్నారు. పాలమూరు ప్రజలకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ఈ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం అనేక పోరాటాలు చేసిందని, ఇప్పుడు దీక్షా దివస్ స్ఫూర్తితో విద్యాలయాల రక్షణకు పోరాడుతామన్నారు.

## ప్రాణాంతక వైరస్‌లు స్వైర విహారం

- **హైదరాబాద్‌లో కలకలం రేపుతోన్న మరో వైరస్**
- **చలి తీవ్రతతో విస్తరిస్తున్న వైరస్**
- **రోజుకు 100పైగా కేసులు నమోదు**
- **న్యూమోనియా బారిన పడుతున్న చిన్నారులు**



**హైదరాబాద్,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**గత కొన్ని రోజులుగా రెండు తెలంగాణలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీంతో చలి గాలుల ప్రభావం చిన్న పిల్లల ఆరోగ్యంలో తీవ్ర సమస్యలు కలిగిస్తోంది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో, చిన్నారులు న్యూమోనియా బారిన పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో రోజూ పదుల సంఖ్యలో చిన్నపిల్లలు చేరుతున్నారు. తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. చల్లని గాలుల కారణంగా చిన్నారులు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారు. వైద్యులు వెల్లడించిన వివరాల మేరకు.. ఇప్పటి వరకు 200కి పైగా న్యూమోనియా కేసులు నమోదవుతున్నాయన్నారు. రోజూ ఓపీ విభాగంలో 30–40 మంది పిల్లలు వస్తున్నారు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఈ సంఖ్య 60కి పెరుగుతోంది. వీరిలో కొంతమందికి హెచ్ఎఫ్ఎన్‌సీ ), వెంటిలేటర్ చికిత్స అవసరమవుతోందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. న్యూమోనియా ప్రధానంగా బ్యాక్టీరియా, వైరస్‌లు, శిలీంధ్రాల ద్వారా వస్తుందని వైద్యులు పేర్కొన్నారు. రెస్పిరేటరీ సిన్సిటియర్ వైరస్, స్ట్రెప్టోకోకస్, ఇన్‌ఫ్లూయింజా వైరస్ వంటి సంక్రమణల కారణంగా 0–5 ఏళ్ల పిల్లలు, 65 ఏళ్లు పైబడి వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. 6 నెలల చిన్నారులకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది న్యూమోనియా వంటి ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో కీలకంగా పనిచేస్తుంది. లక్షణాలు: తీవ్ర జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శరీరం నీలం రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. చలి గాలుల బారిన పడకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు ధరించాలి. వేడి ఆహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలి. చలి కాలంలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వైద్యుల సూచనలు పాటించడం కీలకం. తగిన జాగ్రత్తలు తీసుకుంటే, అనారోగ్య సమస్యలను సమర్థవంతంగా నివారించవచ్చు.

## 317 జీవోపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

దీనికి సంబంధించిన ఫైలును సీఎం రేవంత్ రెడ్డికి పంపగా.. శుక్రవారమే దాన్ని ఆమోదించినట్టు తెలుస్తోంది. అతి త్వరలోనే దీనిపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఇటీవల సచివాలయంలో ఉపసంఘం సమావేశమైంది. స్థానికత ప్రకారం ఉద్యోగుల కేటాయింపుపై సుదీర్ఘంగా చర్చించింది. న్యాయ వివాదాలకు తావు లేకుండా కేటాయింపు జరగాలని అభిప్రాయపడింది. స్థానికతకు అవరోధంగా ఉన్న క్లాజ్‌లపై మంత్రులు రాజనర్సింహ, శ్రీధర్‌బాబు 3 గంటలకుపైగా న్యాయ నిపుణులతో చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహా ఇటీవల అందజేశారు. అంతకుముందు పలు దఫాలుగా సబ్ కమిటీ భేటీ అయ్యింది. ఆయా సందర్భంగా.. 317 జీవో కారణంగా నష్టపోయిన వారి వివరాలు మాత్రమే గుర్తించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. దీంతో వివిధ శాఖల నుంచి వివరాలు అందాయి. అన్నింటినీ పరిశీలించి, ఉప సంఘం నివేదికను తయారు చేసింది. దాన్నే ముఖ్యమంత్రికి సమర్పించింది. అయితే.. సబ్ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## అంతరిక్ష రంగంలోనూ స్టార్టప్‌లదే జోరు

(మొదటి పేజీ తరువాయి)

క్రైవసం చేసుకునేందుకు భారత్ తన అంతరిక్ష కార్యకలాపాలను పెంచుకోవాలని చూస్తోంది. శుక్రవారం(నవంబర్ 29) కేరళ స్టార్టప్ మిషన్ నిర్వహించిన దేశ ఫ్లాగ్‌షిప్ స్టార్టప్ ఫెస్టివల్ హడిల్ గ్లోబల్ 2024లో 'ఇస్రో విజన్ భారత స్పేస్ టెక్ కంపెనీల పెరుగుదల' అనే అంశంపై ఆయన కీలక ఉపన్యాసం చేశారు. తిరువనంతపురంలో కేరళ స్టార్టప్ మిషన్ కార్యక్రమం 'హడిల్ గ్లోబల్ 2024'లో 'ఇస్రో విజన్ భారతదేశంలో అంతరిక్ష సాంకేతిక సంస్థల పెరుగుదల'పై ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, అంతరిక్ష శక్తిగా గుర్తించబడినప్పటికీ, ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా కేవలం రెండు మాత్రమే. శాతం అంటే 386 బిలియన్ US డాలర్లు. 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 1,500 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ యోచిస్తోందన్నారు. ప్రైవేట్ రంగానికి వాణిజ్య కార్యకలాపాలకు ఉన్న అవకాశాలను సూచిస్తూ, భారతదేశంలో కేవలం 15 కార్యాచరణ అంతరిక్ష ఉపగ్రహాలు మాత్రమే ఉన్నాయని, ఇది చాలా తక్కువ అని సోమనాథ్ అన్నారు. అంతరిక్ష సాంకేతికతలో భారత్‌కు ఉన్న నైపుణ్యం, పెరుగుతున్న ఉపగ్రహాల తయారీ కంపెనీల దృష్ట్యా కనీసం 500 ఉపగ్రహాలను అంతరిక్షంలో ఉంచగల సామర్థ్యం మన దేశానికి ఉందని సోమనాథ్ తెలిపారు. "ప్రస్తుత మార్కెట్‌లో అనేక ప్రైవేట్ సంస్థలు అభివృద్ధి చెందుతున్నాయి. ఇవి ఉపగ్రహాలను తయారు చేసి వాటిని కక్ష్యలో ఉంచగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రైవేట్ 'లాంచ్‌ప్యాడ్‌లు' కూడా నిర్మిస్తున్నాయి. 2014లో అంతరిక్ష సంబంధిత స్టార్టప్‌లు ఒక్కటే ఉండగా, 2024 నాటికి ఈ సంఖ్య 250కి పైగా పెరిగింది. 2023లోనే స్పేస్ స్టార్టప్ విభాగంలో రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని సోమనాథ్ తెలిపారు. పెద్ద కంపెనీలు ఇప్పుడు అంతరిక్ష రంగానికి చురుకుగా సహకరిస్తున్నాయని సోమనాథ్ KSUM విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం అంతరిక్షంలో తన కార్యకలాపాలను ఇంటర్–ప్లానెటరీ అన్వేషణకు విస్తరించడంతో, భారతదేశం మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్ , భారత అంతరిక్ష కేంద్రం వంటి భవిష్యత్ ప్రాజెక్టులు కూడా ISRO, ప్రైవేట్–రంగం మధ్య సహకార ప్రయత్నాలుగా ఉంటాయని సోమనాథ్ తెలిపారు. చిన్న ఉపగ్రహాలు, జియోస్పేషియల్ సొల్యూషన్స్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, ఆర్బిటల్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్ వంటి మరెన్నో రూపకల్పన, ప్రయోగాలలో ప్రైవేట్ రంగ ప్రమేయానికి అపారమైన అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు 431 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించామని, అంతరిక్ష రంగంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని సోమనాథ్ పేర్కొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌పై గుర్తుతెలియని ద్రవంతో దాడి

- **పాదయాత్రలో కేజ్రీవాల్ నడుస్తుండగా దాడి**
- **నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్‌ను చల్లాడు. పాదయాత్రలో భాగంగా ప్రజల మధ్య నుంచి అభివాదం చేస్తూ కేజ్రీవాల్? నడుస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనితో అక్కడ తీవ్రమైన అలజడి ఏర్పడింది.ఫిబ్రవరిలో దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మాలవీయ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఒక వ్యక్తి గుర్తు తెలియని ద్రవాన్ని చిమ్మడం కలకలం సృష్టించింది. అయితే వెంటనే అప్రమత్తమైన కేజ్రీవాల్ భద్రతాసిబ్బంది ఆ వ్యక్తిని వెనక్కిలాగేశారు. కోపంతో కేజ్రీవాల్ అభిమానులు అతడిపై దాడిచేశారు. నిందితుడిని కొట్టుకుంటూ కేజ్రీవాల్‌కు దూరంగా తీసుకెళ్లారు. పోలీసులు వెంటనే ఓ తాడుతో కేజ్రీవాల్ చుట్టూ భద్రతావలయంగా ఏర్పడ్డారు. అయితే కేజ్రీవాల్?పై లిక్విడ్ అటాక్? చేసిన నిందితుడు అదే ప్రాంతానికి చెందినవాడని సమాచారం. దిల్లీలో శాంతిభద్రతలు కేంద్రహోం శాఖ పరిధిలో ఉంటాయి. తాజా ఘటన నేపథ్యంలో బీజేపీపై ఆప్ పార్టీ తీవ్రంగా మండిపడింది. దేశ రాజధానిలో ఒక మాజీ ముఖ్యమంత్రికే భద్రత లేనప్పుడు, ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించింది. దిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తింది.

# ఆశలకు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

- జాబ్ చార్ట్ ప్రకారమే పనులు చేయించాలి
- బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**నర్సంపేట, నవంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గంలో ఆశ వర్కర్లకి గత సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే పల్స్పోలియో టిబిసర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ బిఆర్టీయు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఎం%డ% ఏచ్ఓ సాంబశివరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదని సర్వే కు ఉపయోగించే రిజిస్టర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్టో లేని పనులను ఆశ వర్కర్లచే వైద్యాధికారులు చేపిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలని సబ్ సెంటర్ డ్యూటీలు ఆశాల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. సబ్ సెంటర్ డ్యూటీలు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశా వర్కర్లకు జీతాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావతమైతే డిఎం%డ%ఏచ్ఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనిత సంధ్య మల్లీశ్వరి శమ సాలమ్మ సునీత మంజుల, రేఖా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికహారం అందించండి

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**మొగుళ్లపల్లి, నవంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఎంజేపీ పాఠశాలలో భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి పాఠశాలలోని తరగతి గదులతోపాటు. వంటగదిని కూరగాయల సామాగ్రిని పరిశీలించారు. అనంతరం గండ్ర వెంకటరమణ రెడ్డి ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని పౌష్టికహారం అందించాలని హాస్టల్ లో ఫుడ్ ఫాయిజాన్ కాకుండా నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని. చలి కాలం విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వేడి నీటిని సమకూర్చాలని తద్వారా చర్మ వ్యాధులు రాకుండా నిర్మూలించవచ్చని. ఫుడ్ పాయిజన్ విషయంలో. ఫుడ్ సెప్టి అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారి నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ. ఫుడ్ సేఫ్టీ అధికారులపైన ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆహారాన్ని క్రమం తప్పకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు పరిశీలించాలని మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ జడ్పీటిసి జోరుక సదయ్య, దానబోయిన రాములు, దేవునూరి కుమార్, చెక్క శ్రీధర్, ముడుపు రవి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా దాడులలో ముగ్గురి అరెస్ట్... ఆటో స్వాధీనం







**పరకాల, నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో శాయంపేట మండలం నేరేడుపల్లిలో గుడుంబా స్తావరాలపై దాడులు నిర్వహించి గుడుంబా తయారుచేసి అమ్ము తున్న కడెం రాజమ్మ w/o రాజయ్య, ఒంటిరు కొమురమ్మ w/o పోచయ్య లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి (40)లీటర్లు గుడుం బా స్వాధీనం చేసుకోవడం జరిగింది. తరువాత గట్లకనపర్తి కి ఆటోలో రవాణా అవుతున్న సమాచారం మేరకు రూట్ వాచ్ చేసి (20)లీటర్లు గుడుంబా ను, ఆటో ను స్వాధీనం చేసుకొని దుస్సా నాగరాజు s/o రాజయ్య r/o మందరిపేట అనే వ్యక్తి ని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ దాడులలో పాల్గొన్నవారు వై. జ్యోతి ఎస్సై,డి. సులోచన ఎస్సై, లక్ష్మణ చారి హెచ్సి, విజయకుమార్ కాన్స్టేబుల్ ,అఖిల్ కుమార్ కాన్స్టేబుల్, పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో ఆదర్శంగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు

- కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులు అస్తవ్యస్తం



**జగిత్యాల, నవంబర్30(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలోనిబీఆర్ఎస్ గురుకుల బడి బాట కార్యక్రమంలో భాగంగా రాయకల్ మండలం అల్లిపూరు గ్రామంలోని BC సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన కోసం బి ఆర్ ఎస్ నాయకులతో కలిసివెళు





న్న సందర్భంగా పాఠశాల గేట్లకు తాళం వేసి పాఠశాల ఆవరణంలోకి వెళ్లకుండా గేట్లకు తాళం వేసినందుకు గేట్ల ముందు కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసి అనంతరం ప్రహరీ గోడ నిర్మాణం పనులు పరిశీలించి విద్యార్థుల వసతులు మరియు మధ్యాహ్న భోజనం ను పరిశీలించి వారి యొక్క సమస్యలు తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో 36 మంది విద్యార్థులు చనిపోయారు, దాదాపు 500 మంది విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని తీవ్రంగాఅనారోగ్యానికిగురయ్యారు.ఇలా 36 మంది విద్యార్థుల మరణాలకు కారణం రేవంత్ రెడ్డి సర్కార్ అనిఅన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు.గురుకులాల్లో పేద పిల్లల ప్రాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో లోరక్షణలేదు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నాసిరకమైన భోజనాన్ని పిల్లలకు పెట్టడంతో వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. హాస్టళ్లలో పాములు, ఎలుకలు ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. గురుకుల విద్యావ్యవస్థను రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోంది.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి తెలంగాణలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లల సంక్షేమం ఎవరికీ పట్టనట్టు గా ఉందన్నారు.గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా గురుకుల పాఠశాలల్లో చదువుకునేందుకు అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ కలిపి 1,022 గురుకులాలను నెలకొల్పింది. అందులోనూ అత్యంత వెనకబడిన, అనాథ బాలలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలుచేసి విద్యాప్రవేశాలను కల్పించింది. డిగ్రీ వరకు ఉచితంగా ఉన్నతవిద్యను అందించింది. అట్టడుగువర్గాల్లో అక్షరకాంతులను నింపుతూ, నవ, విద్యాతెలంగాణ నిర్మాణానికి బాటలు వేసిందికెసిఆర్ పరిపాలనలో గురుకుల పాఠశాలల్లో పిల్లలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు గురుకులాల్లో చదువుకునే ఒక్కో విద్యార్థిపైన లక్షా 20 వేలు ఖర్చు చేసి ఉన్నత విద్యను అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల BRS పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ , మండల మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, రాయికల్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్, కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్, మాజీ సర్పంచులు నీరటి శ్రీను , కొంపెల్లి రాజమౌళి, మాజీ MPTC దొంతి నాగరాజు, నాయకులు మోర వెంకటేశ్వర్లు, అనుమల్లమహేష్, కంటేగంగారాం , మండల మైనార్టి సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, BRS నాయకులు జగదీష్ , సంజీవ్, ముదం శ్రీను, జలపతిరెడ్డి, రాజారెడ్డి , ఆశాలు, బలరాం,రెండ్ల రాజం, బక్కన్న, శ్రీను , కోరపు రాజం, చంద్ర గౌడ్, మల్లయ్య , రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ సాయి కుటుంబానికి ఆర్థిక సహాయం

- యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ...



**ఖానాపూరం, నవంబర్ 30, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలో కొత్తూరు గ్రామానికి చెందిన మిత్రుడు రక్తదాత సాయి ఫోటోగ్రాఫర్ 26 తారీకు రోజున ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. సాయి కుటుంబానికి మా వంతుగా ఆర్థిక సహాయం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) పెరిక కుల సంఘం కొత్తూరు వారి ఆధ్వర్యంలో సాయి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మేమున్నామని మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. వాట్సప్ ద్వారా దాతల సహాయంతో సేకరించిన అమౌంట్ ను , సాయి కుటుంబ సభ్యులకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ పెరిక కుల సంఘం కొత్తూరు వారి ఆధ్వర్యంలో 26,500 రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన పెరిక కులసంఘం కొత్తూరు,వరంగల్ పోలీస్ శాఖ వారికి, నాయొక్క గురువులకు,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం కొత్తూరు సభ్యులు తమ్మిశెట్టి జంపయ్య డాక్టర్ కానుగంటి వెంకటేశ్వర్లు గోపు హరి ,గోపు రమేష్, కానుగంటి సురేష్ కానుగంటి రవి తమ్మిశెట్టి సురేష్ నరెడ్ల రవి తోట చిన్న బిక్షపతి తోటశీను తోటరాజు తోటఅనిల్ తోట శ్రావణ్ గోసుల సతీష్ నాలం రాజు అరె సంపత్ సాయిరాం మహేష్ శ్రీనివాస్ చిరంజీవి ప్రసన్న కుమార్ వహీద్ అహ్మద్ రాకేష్ సుజాత ఓంకారేశ్వరి సుమలత మాధవి రామకృష్ణ కామేశ్వర్ సందీప్ విశ్వనాథ అనిల్ కుమార్ రాజ్ కుమార్ హరీష్ కుమార్ రమేష్ అశోక్ బతుకన్న, నవీన్ కుమార్ సంతోష్ వీరన్న సత్యనారాయణ, రజనీకాంత్, రవీందర్, పోచగౌడ్, ప్రవీణ్, రహీం, నాగరాజు, జోసెఫ్, మల్లికార్జున్, వంశీధర్ రెడ్డి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు స్విమ్మర్ రాజు కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ హైకోర్ట్ అడ్వకేట్ యాద రవికుమార్, చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పట్టపగలే ట్రాక్టర్లలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా!

- నెంబర్ ప్లేటు లేని ట్రాక్టర్లో తరలుతున్న ఇసుక

**గార్ల,బయ్యారం,నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం, గార్ల-ఇల్లందు ప్రధాన రహదారి పక్కన ఉన్న అలుగేరు లో పట్టపగలే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టక పోవడంతో కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు న్నాయి. అక్రమార్కులు అదును చూసి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు పట్టించుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇసుక అక్రమ వ్యాపారులు ఇసుకను మండలంలోని పలు గ్రామాలతో పాటు,గృహ సముదాయలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గుట్టు చప్పుడు కాకుండా నెంబరు ప్లేటు లేని వాహనాల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా తోలుతున్నారు.ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా పోలీసు,రెవెన్యూశాఖ, మైనింగ్, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



# కేజీవీపీ బీర్కూర్ నందు పీజీసీఆర్టీ గణితం, పీజీసీఆర్టీ కెమిస్ట్రీలకు చెందిన పోస్టులు

**బీర్కూర్, నవంబర్ 30(పీసిడబ్ల్యూ న్యూస్) :** కామారెడ్డి జిల్లా కేజీవీపీ బీర్కూర్ పీజీసీఆర్టీ గణితం మరియు పీజీసీఆర్టీ కెమిస్ట్రీలకు చెందిన మహిళా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పార్ట్ టైం బోధకులు కావలెను అని ప్రిన్సిపల్ గీతా తెలిపారు. సోమవారం సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని జీతము 23000 వరకు ఉంటుందని అర్హత మరియు బిఎడ్, పీజి ఉండవలెనని అన్నారు.

# నర్సంపేట డిపోలో కార్తీక మాసం వనభోజనాలు



**నర్సంపేట, నవంబర్ 30, (పీసీడబ్ల్యూ న్యూస్):** టిజిఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు నర్సంపేట డిపో యందు శనివారం రోజున కార్తీక మాసం వనభోజనాలు ప్రారంభించిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్ఎం (ఓ) కేశరాజు భాను కిరణ్ మరియు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ.ఈ వనభోజనాల కార్యక్రమంలో డిపో ఉద్యోగులు మరియు వారి జీవిత భాగస్వాములు పాల్గొని ఆట పాటలతో మరియు నృత్యాలు చేసి అందరిని అలరించి ఉత్సాహంగా అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ఆటలో పోటీలలో గెలిచిన ఉద్యోగులకు డిపో మేనేజర్ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, సూపర్ వైజర్ లు సూర్యనారాయణ, నర్సింగరావు, బాబు రావు, కిషోర్ మరియు ఈ డబ్ల్యూబి మెంబర్లు శశిధర్, సాంబయ్య మరియు ఉద్యోగులు వారి జీవిత భాగస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంద కృష్ణమాదిగ ఆత్మీయ పరామర్శ..



**టేకుమట్ల, నవంబర్ 30(పీసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్లలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన దూడపాక శ్రీనివాస్ మాదిగ తాత అయినటువంటి దూడపాక లింగయ్య మృతి చెందగా ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆయన పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల. చంద్రమౌళి మాదిగ, జిల్లాసీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ప్రధానకార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ,మేకల రమేష్ మాదిగ,టేకుమట్ల మండల ఇంచార్జిలు రాం రాంచందర్ మాదిగ, రేణుకుంట్ల శంకర్ మాదిగ, చిట్యాల ఇంచార్జి నేరెళ్ల ఓదెలు మాదిగ, నాయకులు తాంద్ర దినేష్ మాదిగ, బొచ్చు తిరుపతి మాదిగ, మచ్చ శ్రీకాంత్ మాదిగ,సంగి రవి, పాల శంకర్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎంపిఎస్ టేకుమట్ల మండల కమిటీ ఎన్నిక

### - మండల ఇంచార్జిలు రేణుకుంట్ల శంకర్ మాదిగ, రాం రాంచందర్ మాదిగ



**టేకుమట్ల, నవంబర్ 30(పీసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో మండల కమిటి ఎన్నుకుంటున్నట్లు ఎమ్మార్పీఎస్ ఎం పి ఎస్ టేకుమట్ల మండల ఇంచార్జీలు రేణుకుంట్ల శంకర్ మాదిగ, రాం రాంచందర్ మాదిగలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ చివరి దశలో ఉందని, కమిటీల పునఃనిర్మాణం చేయడం ద్వారా రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు, ఆదివారం జరిగే మండల కమిటి ఎన్నికకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ, మరియు ఇతర జిల్లా సీనియర్ నాయకులు హాజరవుతున్నారని,ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ నాయకులు ఉదయం 11 గంటలకు టేకుమట్ల మండల కేంద్రంలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఇల్లందుల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వనభోజనాలు



**ఖానాపూరం నవంబర్ 30, (పీసీడబ్ల్యూ న్యూస్):** బుధరావుపేట, మంగళవారిపేట, ధర్మరావుపేట గ్రామాల పద్మశాలి కుల బాంధవులు ధర్మ రావు పేట గ్రామ శివారులోని పగడాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా వన భోజనాలు చేయడం జరిగినది.ఈ సందర్భంగా అధ్యక్షులు లింగ బత్తులయాక సాయన్న మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కుల సభ్యులకి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరము ఇదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాను.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పద్మశాలి మండల అధ్యక్షుడు కుడికాల సాంబయ్య మండల ప్రధాన కార్యదర్శి తౌటు రమేష్ మరియు మూడు గ్రామాల ఉపాధ్యక్షులు దేవులపల్లి నరసయ్య ప్రధాన కార్యదర్శి అడ్లగట్ల ప్రసాద్ కోశాధికారి చుట్టాల దయాకర్ గౌరవ అధ్యక్షులు కోడెం రమణ బింగి రాజు పరిసరవి కందగట్ల బిక్షపతి లింగ బత్తుల హరీష్ చిట్యాల వీరన్న కుసుమ శ్రీను నాగరాజులు పాల్గొన్నారు



# అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం AIDRM రెండవ జాతీయ మహాసభను విజయవంతం చేయగలరు

### • డి.హెచ్. పి.ఎస్.జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్



**గంగాధర, నవంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలంఅఖిలభారత దళిత హక్కుల ఉద్యమం (AIDRM) రెండవ జాతీయ మహాసభ తెలంగాణ రాష్ట్రంలో దళిత హక్కుల పోరాట సమితి (DHPS) ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవనంలో జనవరి 5. 6. 7. తేదీలలో జరగనున్నది ఈ జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని గంగాధర మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. దీన్ని ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి DHPS రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరి చేరడం లేదు భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది సమన్యాయ కల్పనలో మన ప్రభుత్వాల కృషి లోపం కనిపిస్తున్నది తరతరాలుగా అణిచివేత అంటరానితనం. వివక్షత. దోపిడీ. పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్యా. వైద్య. వ్యాపారాన్ని రద్దు చేయాలని. ఉద్యోగ. ఉపాధి అవకాశాల కోసం దేశ సంపదలో దళితులను వాటా కోసం సమర శంఖారావం పూరించడానికి 2025 జనవరి 5. 6. 7. నా మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ హైదరాబాదు నగరంలో జరుగుతాయని ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దళితులను ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కోసం కుల వివక్షత కుల నిర్మూలన కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని దళితుల అభ్యున్నతికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుచున్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి అంబేద్కర్ హస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలని మరియు ఇండ్లు లేని వారు చాలావరకు దళితుల్లో ఉన్నారు కాబట్టి ఇందిరమ్మ ఇండ్లను దళితులకు ఎక్కువ శాతం కేటాయించాలని మరియు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ప్రతి ఇంటికి ఇవ్వాలని చెప్పి ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ మహాసభలు 5. 6. 7. తేదీలలో హైదరాబాదులో జరిగే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (AIDRM) మహాసభలకు దళితులు. విద్యార్థులు. మేధావులు. దళిత సంఘాల నాయకులు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో DHPS రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల భూమేశ్వర్ మరియు గంగాధర మండల కన్వీనర్ కోలేపాక మల్లేశం, కో కన్వీనర్ గంగాధర రఘు సభ్యులు కోలేపాక వినోద్, గంగాధర కుమార్,చిలుముల మైసయ్య, గంగాధర మధు, గంగాధర ఎల్లయ్య, గంగాధర అంజయ్య, గంగాధర శంకర్, సుంకే రాంచంద్రరు, లింగాల లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గంధంపల్లి రైతు వేదికలో ఘనంగా రైతే రాజు పండుగ

### • వర్చువల్ ద్వారా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రైతులకు సందేశం...



**బయ్యారం,నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం గంధం పల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతే రాజు కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క వర్చువల్ గా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్న అభివృద్ధి పథకాలను, రుణ మాఫీ పై పూర్తి వివరణతో అవగాహనా కల్పించారు. రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రము లో ప్రతి రైతు రాజేనని అన్నారు.ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ%\%రూ.7,625 కోట్ల రైతు భరోసా,ధాన్యానికి క్వింటాల్ కు రూ.500 బోనస్,రూ.10,444 కోట్లతో ఉచిత విద్యుత్ ,రూ.1433 కోట్ల రైతు బీమా ,రూ.95 కోట్ల పంట నష్ట పరిహారం, రూ.10,547 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు చేపట్టామన్నారు.ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చాం అన్నారు.ఇది నెంబర్ కాదు రైతులు మాపై పెట్టుకున్న నమ్మకం .ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు పొలానికి వెళ్లి అరక కట్టాల్సిన రైతు పోలింగ్ బూతుకు వెళ్లి "మార్పు" కోసం ఓటేశాడు.ఈ సంతోష సమయంలో అన్నదాతలతో కలిసి రైతు పండుగలో భాగంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రైతులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజ్జా వెంకటేశ్వర్లు,చాగర్లమూడి భాస్కర్, ప్రవీణ్ నాయక్, గంద్రతి భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ,ఏ ఈ ఓ లు నాగార్జున, పూజిత, రచన, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30 (పీసీడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ 59డివిజన్ కనకదుర్గ కాలనీలో సుమారు రూ. 75లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కనకదుర్గ కాలనీలో ఎక్కువగా సీనియర్ సిటిజన్స్ ఉన్నారని వారికీ ఉపయోగపడే విధంగా పార్క్ అభివృద్ధి చేయాలని అందులో భాగంగానే 2నెలల క్రితమే కమిషనర్ తో కలిసి పార్క్ మరియు రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించినట్లు తెలిపారు. అందులో భాగంగానే నేడు 74.95లక్షల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఏసిఎస్‌లో 'రైతే రాజు' పండుగ

### • రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం: మూల మధుకర్ రెడ్డి..





**బయ్యారం, నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘంలో రైతు విజయోత్సవ వేడుకలలో భాగంగా సంఘ రైతులకు స్వీట్లు తినిపించి రైతే రాజు పండుగను సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయ రంగానికి 54,280 కోట్లు ఖర్చు చేసిందని ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఆ ఘనత దక్కిందని అన్నారు. రైతు రుణమాఫీకి 22,22,67 మంది రైతులకు రూ.18 వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం వెచ్చించిందని, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తుందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం మరియు వరదల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టానికి ఆర్థిక సాయం, రైతు బీమా కవరేజీ ప్రీమియం చెల్లింపులు, పచ్చి రొట్టె ఎరువు తయారికి సబ్సిడీ అందజేస్తుందని, మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం సేకరిస్తుందని, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుందని,ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ,వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాలు చేపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు దాదాపు రూ.2 కోట్లకు పైగా రుణమాఫీ వచ్చిందని, వచ్చిన రుణమాఫీలో తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న 596 మంది రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేసామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతే రాజు పండుగను రైతుల సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం రైతులు సమక్షంలో సంఘం డైరెక్టర్లు చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామ రెడ్డి, చాగర్లమూడి భాస్కర్, చెరుకుపల్లి నాగమణి, కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం, బండారి మల్లయ్య, రైతులు గంద్రాతి సత్యనారాయణ రెడ్డి, కొల్ల హరినాథ్ బాబు,రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, సంఘ సిబ్బంది అనూష, సురేష్, వెంకటేష్, ముధాకర్, గణేష్ పాల్గొన్నారు.

# గణితంలో ప్రతిభ చాటిన విద్యార్థికి ఎంఈఓ అభినందనలు



**మొగుళ్లపల్లి, నవంబర్ 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మండల స్థాయి పదవ తరగతి గణిత ప్రతిభా పరీక్ష పోటీలో మొట్లపల్లి జడ్పీహెచ్ఎస్ లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని మొగుళ్లపల్లి ఎంఈఓ లింగాల కుమారస్వామి అభినందనలు తెలియజేసారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో. శు క్రవారం నిర్వహించిన మండల స్థాయి 10 వ తరగతి గణిత ప్రతిభా పోటీలలో మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ మొట్లపల్లి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పి.అభిరామ్ మొదటి స్థానంలో నిలిచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి అభినందించారు, అదేవిధంగా మండల స్థాయిలో రాణించినందుకు శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయులు వీరయ్య, ఉమారాణి సేవలను కొనియాడారు. ఇలాంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని అలాగే జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలవాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి అభిరామ్ కు బహుమతిని ఈ పోటీలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు వినయ్ ,అంజి లకు ప్రశంసా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహస్వామి, సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి, కే రవీందర్, గ్లోరీ రాణి, శోభారాణి, కవిత, రవి ప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలలు అందరికీ చదువు, ఆరోగ్యం, భద్రత ముఖ్యం

### • వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య













**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాలలు అందరికీ చదువు, ఆరోగ్యంతో పాటు బాల బాలికల భద్రత ముఖ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( మిషన్ వాత్సల్య) ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పిల్లలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలని తెలిపారు. బాలికలు ఏవైనా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. మన బాల్యం ఎంత హ్యాపీగా ఉంటుందో జీవితం అంతే హ్యాపీగా ఉంటుందని అన్నారు. పిల్లలు ఒక నిర్ణిత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కేవలం చదువు పైన మాత్రమే దృష్టి పెట్టాలని, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 2వ ర్యాంక్, ఇండియా 1వ ర్యాంకర్ ఏరిగైసి అర్జున్ కి కలెక్టర్ ప్రావీణ్య గారితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో టేకుమట్ల మండల కేంద్రం

● హెచ్‌పి పెట్రోల్ బంక్ నుండి పోచమ్మ దేవాలయం వరకు గాఢ అంధకారం ● ప్రమాదాలు జరిగే అవకాశం ● పట్టించుకోని అధికారులు..





**టేకుమట్ల, నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంనుండి ఆశీరెడ్డిపల్లి గ్రామం వైపు వెళ్లే దారిలో హెచ్ పి బంక్ నుండి పోచమ్మ దేవాలయం వరకు వీధి లైట్స్ లేక ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైన్స్ షాప్ ల ముందు మందుబాబులు ఇష్టానుసారం వాహనాలు నిలిపి ఉంచడం మరియు మద్యం సెవించిన వాళ్లు మత్తులో ఇష్టానుసారంవాహనాలు నడపటం అక్కడ ఉన్న రద్దీ మూలంగా చీకటిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్న వైన్స్ యాజమాన్యం మరియు గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం ప్రతి స్థంభానికి వీధి లైట్స్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, వీధి లైట్స్ లేక కటిక చీకటిలో భయభ్రాంతులకు గురి అవుతూ ప్రజలు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి మండల కేంద్రంలో దాపురించింది. ఇకనైనా వైన్స్ యాజమాన్యం,గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి లైట్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ నగరాన్ని ఏడ్యూకేషనల్ హాబ్‌గా తీర్చిదిద్దుతాం

● కాకతీయ యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉంది ● సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే కోచ్ ఫ్యాక్టరీ, మామునూర్ ఎయిర్ పోర్ట్ కల సాకారం ● కాకతీయ యూనివర్సిటీలో సమస్యల పరిష్కారం, అభివృద్ధి పై యూనివర్సిటీ అధికారులతో సమావేశం ● కాకతీయ యూనివర్సిటీ భూముల సంరక్షణ, అభివృద్ధి పై సమగ్ర డిటైల్ ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేయాలి ● డిసెంబర్ 23న మరోసారి సమావేశం నిర్వహిస్తాం..





**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగరాన్ని ఏడ్యూకేషనల్ హాబ్ గా మార్చాలనే లక్ష్యంతో కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళన చేపట్టెందుకు ప్రయత్నిస్తు న్నామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధి, సమస్యల పరిస్కారం, మౌలిక వసతుల కల్పన వంటి అంశాల పై యూనివర్సిటీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఎమ్మెల్యేలతో కలిసి ఎంపీ డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధికి రూ. 4వేల 500 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, కాకతీయ యూనివర్సిటీ సమగ్ర అభివృద్ధి పై ఒక డిపిఆర్ రెడీ చేస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీ భూముల కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యూనివర్సిటీలో మహిళల హాస్టల్స్, డైనింగ్ హాల్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. 28సార్లు ఢిల్లీకి వెళ్లారు 28 రూపాయలు కూడా తీసుకురాలేదని కేటీఆర్ అంటున్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 45 వేల కోట్ల కేంద్ర నిధులు తీసుకొచ్చారు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వరంగల్ అభివృద్ధి వేగంగా జరుగుతోందని స్పష్టం చేశారు. 2025 ఆగస్టు వరకు కోచ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి అవుతాయని, అలాగే రెండేళ్లలో ఎయిర్పోర్టు పనులు కూడా పూర్తవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి, రిజిస్టర్ మల్లారెడ్డి, పలు విభాగాల అధిపతులు, ఈసీ మెబర్లు, పాల్గొన్నారు.

# కాజ్ వే బ్రిడ్జి రవాణాకు వీలుగా తాత్కాలిక మరమ్మతులు



**రామడుగు,నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రం నుండి తాటి వనం నుంచి షానగర్ వెళ్లడానికి ఉన్న కాజ్ వే బ్రిడ్జి గత వర్షాకాలం తీవ్ర వరదలు వచ్చి కూలిపోయింది. దీంతో తాటివనానికి వెళ్లే గౌడ కులస్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల అనుసారం శనివారం కాజ్ వే పై దెబ్బతిన్నచోట మొరం పోయించి రవాణాకు వీలుగా తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సత్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరివేని తిరుమల తిరుపతి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ వైస్ ఎంపీపీ పురెళ్ళ గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శ్రీనివాస్,పొన్నం మల్లేశం, వడ్లూరి రవీంద్ర చారి గౌడ సంఘం అధ్యక్షుడు గోనేపల్లి రాజయ్య, డైరెక్టర్లు గుర్రం శ్రీకాంత్ గౌడ్, పూరెల్ల మనోజ్ కుమార్, బత్తిని లక్ష్మణ్ బత్తిని విజయ్ పూరెల్ల శ్రీకాంత్ గౌడ్, గోనేపెల్లి పర్శరాములు,పూరెల్ల తిరుపతి,అనుపురం రాజయ్య సభ్యులు అనుపురం తిరుపతి, పూరెళ్ళ ఆంజనేయులు, పూరేళ్ల శేఖర్,అనుపురంవెంకటేష్,అనుపురం రాజేశం, గ్రామస్తులు జెట్టిపల్లి వీరయ్య, ఉత్తెం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పక అమలు చేస్తుంది

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





**చిట్యాల, నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం మండలంలోని నైన్పాక గ్రామంలో కోటి పది లక్షలతో నూతనంగా నిర్మించిన 33/ 11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని, ఒడితల గ్రామంలో నూతనంగా నిర్మించ బోతున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన, ప్రారంభోత్సం చేశారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ నైన్ పాక సబ్ స్టేషన్ లో మొత్తం మూడు ఫీడర్లు నైన్పాక, చైన్పాక, వరుకోల్పల్లి కి నిరంతర విద్యుత్ సౌకర్యం అందుతుందని, కోతలు లేని నాణ్యమైన విద్యుత్ను అందించడమే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఐదు గ్యారంటీలు చేరాయి మిగతా ఒకటి కూడా నెరవేరుస్తాం రుణమాఫీ రెండు లక్షలు పూర్తిస్థాయిలో త్వరలోనే చేస్తామని రైతులకు తెలిపారు. మహిళలకు 2500 రానున్న రోజుల్లో ఆరులైన మహిళలకు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కరెంట్ అధికారులు ఎస్సీ మట్సూర్ నాయక్, స్థానిక ఏ ఈ శ్రీధర్, అధికారులు సిబ్బంది, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య . కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, , చిలుకల రాయ కొమురు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, ఓరం సమ్మయ్య, కామిడీ రత్నాకర్ రెడ్డి, నక్క భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుర్ర మల్లేష్ గౌడ్ గజ్జి మన్యం శ్రీనివాసరావు .కాంగ్రెస్ పార్టీ మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిట్ స్నాతకోత్సవ వేడుకలు



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఎన్ఐటి లో 22వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం వరంగల్ ఎన్ఐటి 22వ స్నాతకోత్సవానికి డి ఆర్ డి ఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ కామత్ ముఖ్య అతిథిగా హాజరైనారు. 1875 మంది విద్యార్థులకు డిగ్రీలు, 11 మంది విద్యార్థులు బంగారు పతకాలు, ఉత్తమ పి హెచ్ డి థీసిస్, పిజీ అవార్డులు అంద చేశారు. డాక్టర్ సమీర్ కామత్ ఇన్‌స్టిట్యూట్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శనివారం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో 22వ స్నాతకోత్సవం నిర్వహించారు. సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి, డి ఆర్ డి ఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ 22వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ గీతం అనంతరం వరంగల్ ఎన్ఐటీ చైర్‌పర్సన్, డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కాన్వొకేషన్‌ను ప్రారంభించి కాన్వొకేషన్ నివేదికను సమర్పించారు. ఈ కాన్వొకేషన్‌లో 1875 విద్యార్థులు పట్టాలు అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. "కాన్వకేషన్ అనేది గ్రాడ్యుయేషన్ విద్యార్థులు, తల్లిదండ్రుల కలలు కనే కార్యక్రమమని, గ్రాడ్యుయేషన్ విద్యార్థులు సామాజిక సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అందించడం ద్వారా మన పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని అన్నారు. ప్రభావవంతమైన పరిశోధనలను , ప్రోత్సహించేందుకు ఇన్‌స్టిట్యూట్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రవేశపెట్టింది. ఈ ఏడాది నలుగురు అధ్యాపకులకు పరిశోధనా విశిష్ట పురస్కారాలు లభించాయి. విధుల నిర్వహణలో నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది అవార్డులను ప్రవేశపెట్టింది. ఈ విద్యా సంవత్సరం నుండి, పీజీ, పి హెచ్ డి విద్యార్థులకు ఉత్తమ థీసిస్ అవార్డులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇన్స్టిట్యూట్ 54.72 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లు, 4.19 కోట్ల విలువైన కన్సల్టింగ్ గ్రాంట్‌లను పొందింది. గ్రాంట్లు అందించడం, పరిశ్రమలతో సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా స్టార్టప్‌లను ప్రారంభించేందుకు అధ్యాపకులు, విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 300 కంపెనీలు క్యాంపస్‌ని సందర్శించాయి. గతేడాది అత్యధికంగా 88 లక్షల ప్యాకేజీ అందించారు. సమర్థవంతమైన పాలన కోసం వరంగల్ ఎన్ ఐ టి గత ఏడాది నవంబర్ లో ఇ-ఆఫీస్ విధానాన్ని ప్రవేశ పెట్టింది. పూర్వ విద్యార్థుల ఉదార సహకారంతో 2.3 కోట్ల ఎండోమెంట్ ఫండ్ స్థాపించబడింది. డా. సమీర్ వి కామత్ స్నాతకోత్సవ గ్రాడ్యుయేట్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలలో ఒకదాని నుండి గ్రాడ్యుయేట్ అవటం మీ అదృష్టం. దేశ నిర్మాణానికి సహకరించే బాధ్యత కూడా మీపైన ఎక్కువగా ఉంటుంది. వరంగల్ నిట్ పూర్వ విద్యార్థులు డి ఆర్ డి ఓ తో సహా ప్రపంచవ్యాప్తంగా విభిన్న పాత్రలకు సహకరిస్తున్నారు. నిజానికి, డి ఆర్ డి ఓ లో నా మొదటి బాస్ వరంగల్ నిట్ పూర్వ విద్యార్థి. ఆయన మార్గదర్శకత్వం వల్లే నేను ఇంతగా ఎదిగాను. మీ విద్యాభ్యాసం ఈ రోజుతో ముగియదు. నేర్చుకోవడం ఎప్పుడూ ముగియదు. మీరు మీ కార్యాలయంలోకి ప్రవేశించి నప్పుడు, ఎల్లప్పుడూ జ్ఞానం కోసం ఆకలితో ఉండండని, మీరు విజయం సాధించాలనుకుంటే, మీ నైపుణ్యాలను నిరంతరం నేర్చుకోవాలి అన్నారు. మీరు ఆనందించే పనిని మీరు గ్రహిస్తే, మీరు బాగా పని చేసే అవకాశం ఉంది. 1958లో డి ఆర్ డి ఓ ఏర్పడింది, ఇది రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క ఆర్ అండ్ డి విభాగం, క్షిపణి సాంకేతికత విషయానికి వస్తే ఒక దేశం గా మనం ప్రపంచంలోని అగ్రగామిగా ఉన్నాము. దేశవ్యాప్తంగా 15 విద్యాసంస్థల్లో 15 డి ఆర్ డి ఓ అకడమిక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ప్రారంభించాము. మీరు సవాలు చేసే పాత్రను ఎంచుకున్నప్పుడు ప్రత్యేకంగా ధైర్యంగా ఉండండి. గ్రాడ్యుయేట్‌లను, పతక విజేతలను ఆయన అభినందించి ప్రసంగాన్ని ముగించారు. ఈ సంవత్సరం కాన్వొకేషన్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌కి చెందిన మంజిమా కర్మాకర్ ఇన్‌స్టిట్యూట్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. మనీషా వర్షినీ, ఎంసిఏ, అన్ని పిజీ ప్రోగ్రా మ్‌లలో టాపర్‌గా నిలిచి బంగారు పతకాన్ని అందుకున్నారు. కెమిస్ట్రీ లో అరుణ్ కుమార్ ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్‌కి రోల్ ఆఫ్ ఆనర్‌ను అందుకున్నారు. అంతకు ముందు డాక్టర్ సమీర్ వి కామత్, ప్రొ. బిద్యాధర్ సుబుధి, డైరెక్టర్, ఇన్స్టిట్యూట్ నిర్వాహకుల సమక్షంలో, ఇన్స్టిట్యూట్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. 10 పడకల ఎమర్జెన్సీ వార్డు, లాబొరేటరీ, ఫిజియోథెరపీ, ఫార్మసీ బ్లాక్ లో ఉంటాయి. ఈ సౌకర్యంఇన్‌స్టిట్యూట్‌లోనివిద్యార్థులకు,సిబ్బందికిప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.



# దత్తత అనేది ఒక వరం: జిల్లా సంక్షేమ అధికారి



**కరీంనగర్ టౌన్, నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** దత్తత అనేది ఒక వరమని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. అంతర్జాతీయ దత్తత మాసంను పురస్కరించుకుని కరీంనగర్ లోని శిశుగృహాలో దత్తత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దత్తత తీసుకున్న తలిదండ్రులు, దరఖాస్తు చేసుకున్న దంపతులు కార్యక్రమానికి హాజరయ్యారు. దత్తత తీసుకోవాలనుకునే వారు కార వెబ్సైటులో దరఖాస్తు చేసుకుని చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సరస్వతి అన్నారు. దత్తతకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

# మృతి చెందిన చుంచు వీరలక్ష్మికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**హసన్‌పర్తి, నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని దేవన్నపేట లో చుంచు వీరలక్ష్మి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన బి ఆర్ ఎస్ నాయకులు పలువురు ఈ కుటుంబాన్ని పరామర్శించి చుంచు వీరలక్ష్మికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వీరిలో మండల అధ్యక్షుడు బండి రజనీ, పంజాల భూపాల్ గౌడ్, చుంచు రవి, చుంచు విజేందర్, మేకల సుధన్, సూరం వాసుదేవ రెడ్డి, దామెర సాగర్, నందిపాక మొగిలి, చుంచు అశోక్, పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయిలో నైన్ పాక విద్యార్థులు..



**చిట్యాల, నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో ఉన్నత పాఠశాలలో, ఏడవ తరగతి చదువుతున్న, దొంతుల సనత్ సూర్య అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికై మంచిర్యాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు వెళ్తున్నాడు. నిన్న జరిగిన గణిత టాలెంట్ పోటీలలో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ధనలక్ష్మి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో ఎంపికై జిల్లా స్థాయికి వెళ్తున్నది. నిన్న జరిగిన జిల్లాస్థాయి వంటల పోటీలలో నైన్ పాక పాఠశాలకు సంబంధించి మధ్యాహ్న భోజన వంటల మహిళా గ్రూపు ప్రథమ స్థానాన్ని గెలుపొందడం ఆనందదాయకం. వీరందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రావుల ఊర్మిల సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి బొక్కలగూడెం గ్రామానికి చెందిన వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం తల్లి కుల్ల అరుణ ఆరోగ్య అవసరాల కోసం రూ. 1 లక్ష రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్‌ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్నగౌడ్, ఖీమానాయక్, కొండేటి బాలకృష్ణ, మరుపట్ల సాయికుమార్ ల్యాబర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజాబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**● తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ● ఘనంగా ప్రారంభమైన ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు**









**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పటిష్ఠమైనదని, రాజ్యాంగ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యత అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ బీమపాక అన్నారు. శనివారం హనుమకొండలోని స్థానిక కాకతీయ హరిత హెూటల్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర రెండవ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత మహాసభల ప్రాంగణంలో ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు ఐఏఎల్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రారంభమైన రాష్ట్ర మహాసభలకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక హాజరయ్యారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం ఉద్దేశాలు' అనే అంశంపై జస్టిస్ నగేష్ బీమపాక మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం సిద్ధించాయని, ఎంతో మంది మహానుభావులు దేశాన్ని, రాజ్యాంగాన్ని ముందుకు నడిపించారని అన్నారు. మన దేశ రాజ్యాంగం 75 ఏళ్లు గడిచినా పటిష్ఠంగా ఉందని, సాంఘిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం లక్ష్యాలుగా నమ్మకం, విశ్వాసం, వ్యక్తి స్వేచ్ఛ మన రాజ్యాంగం గొప్పతనం అన్నారు. రాజ్యాంగం అమలులో కొన్ని వైఫల్యాలు ఉన్నప్పటికీ మెజారిటీ ప్రజల హక్కులను కాపాడుతున్నదన్నారు. రాజ్యాంగం పీఠికలో ఉన్న లక్ష్యాలను అమలు, అందరికీ సమాన హక్కులు అందించడంలో సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న అనేక హక్కులు, విశ్వాసాలను గుర్తించనపుడే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిరక్షణలో న్యాయవాదులు ముందంజలో ఉండాలన్నారు. అలాగే దేశ పౌరులుగా మనం హక్కులతో పాటు మన బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. సోషల్ మీడియా వచ్చిన తరువాత ఏ వ్యక్తి వ్యక్తిగత జీవితం తన చేతిలో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి గురించి ఏదైనా మాట్లాడవచ్చుననే స్థాయికి భావ ప్రకటన స్వేచ్ఛ చేరుకుందన్నారు. ప్రజలు తమ హక్కులనే గుర్తిస్తున్నారు కాని, బాధ్యతలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వారు ఏమిచ్చారోనని ఆలోచించకుండా దేశం తనకేం ఇచ్చిందని ఆశిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కొరకు న్యాయవాదులు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. మహాసభలలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నరసింహ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐఏఎల్ ప్రతిష్టాత్మక సంస్థ అని, ఎంతోమంది పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, ఈ మహాసభలలో న్యాయవాదుల సమస్యల పై చర్చించి తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ కృషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఇండియన్ లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మహాసభలలో సౌహార్ద సందేశం ఇస్తూ న్యాయవాదుల సమస్యల పై రానున్న రోజుల్లో కలిసి ముందుకు సాగుతామన్నారు. ఈ మహాసభల్లో ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మురళీధర, రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు, రిసెప్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఐఏఎల్ నాయకులు, న్యాయవాదులు ఏవి. క్రిష్ణారావు, బొమ్మ గాని శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బీమనాథ్ శ్రీనివాస్, ఐయిప్సో జాతీయ కార్యదర్శి కేవిఎల్, హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రమేష్ బాబు, జీవన్ గౌడ్, ఐఏఎల్ నాయకులు ఎం. ఆది రెడ్డి, జయ శ్రీనివాస్, ఓరుగంటి శేషగిరిరావు, మాధవరావు, లతీఫ్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభలలో ఇటీవల ఏఐబీఈ పరీక్షలలో ముందంజలో నిలిచిన ఐదుగురిని జస్టిస్ నగేష్ బీమపాక శాలువాతో సత్కరించి క్రిమినల్ లా పుస్తకాలను అందజేశారు.

# కేవలం సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

**● అధికారం కోల్పోయిన బాధలో ఉనికిని చాటుకునేందుకే దీక్షా దివస్ పేరుతో డ్రామా ● కేటిఆర్ నీపేరూ.. నీచదువు రెండూ ఆంధ్రతో ముడిపడి ఉన్నాయి ● ఎన్నో ఆశలతో కొత్త రాష్ట్రం ఏర్పాటు చేస్తే.. కేసిఆర్ కుటుంబం పదేళ్లు ఆర్థిక విధ్వంసం సృష్టించింది ● దోపిడీ చేసిన బిఆర్ఎస్ నాయకులకు తెలంగాణ అస్తిత్వంపై మాట్లాడే నైతిక హక్కులేదు ● సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**కరీంనగర్, నవంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని రేయింబవళ్లు తేడా లేకుండా దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబానికి బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ అస్తిత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అలుగునూరులో కేటీఆర్ మాట్లాడిన మాటలు వింటే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినప్పటికీ అహంకారం తగ్గలేదనేది స్పష్టంగా కనపడుతుందన్నారు. సోనియా గాంధీ ఆనాడు కరీంనగర్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక ఇబ్బందులను అధిగమించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే, పార్లమెంట్ లో యుపిఏ ప్రభుత్వం తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో కేసిఆర్ ఎక్కడున్నాడని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ దొంగ దీక్షతో తెలంగాణ ఏర్పడిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగనిరతితో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే, గడచిన పదేళ్లు కేసిఆర్ కుటుంబం గడీలపాలనతో, భావితరాలకు లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందిని ఆరోపించారు. అసలు పేరు అజయ్ రావు ఉండగా రాజకీయ లబ్ధి కోసం ఎన్టీఆర్ మెప్పు కోసం కేసిఆర్ నీపేరు తారక రామారావు అని మార్చి ఆంధ్రాలో చదివించి అమెరికాకు పంపిస్తే తెలంగాణ ఉద్యమం పేరుతో గోతికాడి నక్కలా వచ్చి, ఇతరుల సీటును లాక్కొని నాయకుడివైన నువ్వు, కరీంనగర్ గడ్డ మీద కొచ్చి నీతులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అధికారమిస్తే ఎన్నో కళలుగన్న రాష్ట్రాన్ని బాగుచేయల్సిందిపోయి కుటుంబ పాలనతో ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్ల రూపాయలు దండుకుని నీతులు మాట్లాడితే ఎట్లా కేటిఆర్ అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా ప్రజలు బాధ్యత ఇస్తే ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ లో పడుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఉనికిని చాటుకునేందుకు దీక్ష దివస్ పేరుతో అలుగునూరులో ఒక్క రోజు డ్రామా నడిపారని ప్రజలు వీరిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. గడీల పాలనను గద్దె దించి ఏడాది కాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజా పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, జీడి రమేష్, దన్నాసింగ్, పొరండ్ల రమేష్, కుర్ర పోచయ్య, ఖాజా ఖాన్, శేహెన్షఅమేర్, అష్రఫ్, సుదర్శన్, మాసుం ఖాన్, బషీర్, హనీఫ్, ఆంజనేయులు, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్

**● ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి**

**● 1500 ఆటోలకి QR కోడ్‌తో అనుసంధానం**

**● ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**

**● జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల టౌన్, నవంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోనిప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైనడాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాతక్రోడీకరించినసమాచారంను మై ఆటో ఇస్ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ గ్రౌండ్ లో ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూజగిత్యాల పట్టణంలో సుమారు 1500 ఆటో లకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు MY AUTO IS SAFE అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న మీరు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల QR కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్ కి చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ MY AUTO IS SAFE స్టిక్కరింగ్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ, ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. ఎస్పీస్వయంగా ఆటో లో కూర్చొని QR కోడ్ ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితి మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, RTO శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణ రెడ్డి,QR CODE అప్ రుపకర్త రమేష్ రెడ్డి , RI వేణు, ట్రాఫిక్ ఎస్. ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నేతలు

**● విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన అబుల్ కలాం నేటి తరానికి ఆదర్శం ● పిసిసి కార్యదర్శి, వైద్యుల అంజన్ కుమార్ ● అబుల్ కలాం ఆజాద్ దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి కావడం మైనారిటీలకు గర్వకారణం ● మహ్మద్ అహ్మద్ అలి, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ● అబుల్ కలాం జీవిత చరిత్రను నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం అభినందనీయం ● అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్**



**కరీంనగర్, నవంబర్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై నగరంలోని పలు పాఠశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేడు నగరంలోని నేషనల్ ఫంక్షన్ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ గారు, మాజీ కార్పొరేటర్ శ్రీమతి.వైద్యుల శ్రీదేవి, పిసిసి సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్ గారు, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఏ.మోసీన్ గార్లు హాజరై తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో వేర్వేరుగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన రేడియన్స్ హై స్కూల్ విద్యార్థిని మరియం బటూల్ కు, గల్ఫ్ హై స్కూల్ విద్యార్థిని ఖమర్ అఫ్రీన్ లకు మొదటి బహుమతి, లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని దురిశెట్టి తరుణి వైష్ణవి, ఉస్మాన్ పుర జి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థిని మునజ్జా ఫిర్దోస్ లకు రెండవ బహుమతి, ఎన్.ఎస్.హై స్కూల్ విద్యార్థిని ఇఫ్రా ఖానం, సవరన్ జి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థిని అయేషా ఫాతిమా లకు మూడవ బహుమతులతో పాటు నగదు పారితోషకం అందజేయడం జరిగింది.వాటి ఫలితాలతో నేడు ప్రపంచ స్థాయిలో ఎంతోమంది భారతీయులు దేశ విదేశాలలో ఉన్నత స్థానంలో జీవిస్తున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరు, వారు ప్రఖ్యాత పండితునిగా, కవి గా, అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హింది, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు అయినందునే భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా గురువుగారు వారిని విద్యాశాఖ మంత్రిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అంత గొప్ప నేతను వారి చరిత్రను నేటి తరం వారికి తెలియజేసే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్నామని అన్నారు. కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ నాయకులు హాజీ భాయ్, పాషా, మహమ్మద్ ఆమేర్, మహమ్మద్ ఇమ్రాన్, అక్రమ్, ఆసిఫ్, వసీం, శాకీర్, రెహానా సిరాజ్, సర్వర్ ఖాన్, జమీల్, మాజీద్ అలి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టణ బ్యాటరీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్ది విజయ్ భాస్కర్...



**కరీంనగర్,నవంబర్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కోతి రాంపూర్ లో ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ బ్యాటరీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అసోసియేషన్ అధ్యక్షులుగా పెద్ది విజయభాస్కర్ ఉపాధ్యక్షులుగా కంకణాల అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కట్ట శ్రీనివాస్ దర్శనాల కృష్ణ కార్యదర్శిగా అప్రోచ్ కాజా పాషా మోయిన్ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య సలహాదారులుగా రేగళ్ల నగేష్ ముఖ్య కార్యదర్శి రూపేష్ రమేష్ ఇమ్రాన్ జాకీర్ ఖాన్ యాకూబ్ ఓదెలు శ్రీనివాస్ అమీర్ ఖాన్ గార్లను కరీంనగర్ బ్యాటరీ షాప్ ఓనర్స్ (30) మంది సభ్యులుగా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.